


## ఇసుక మాఫియా పరాకాష్టకుఇదే నిదర్శనం

కరీంనగర్ జిల్లాలో ఇసుక మాఫియా పరాకష్టకు ఈ చిత్రం నిదర్శనంగా నిలుస్తున్నది. నిత్యం వందలాది ఇసుక లారీల రాకపోకలతో మానకొండూర్-వీణవంక దారి భయానక వాతావరణాన్ని తలపిస్తున్నది. ఓవర్ లోడు, ఆపై అతివేగం ప్రజల ప్రాణాలను బలిగొంటున్నది. ఇందుకు కారణం మానకొండూర్, వీణవంక మండలాల్లో ఇసుక రీచ్ లు ఉండడమే కారణం. గతంలో తామెన్నడూ ఇలాంటి భయానక పరిస్థితి చూడలేదని ఆయా మండలాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయాల్లో పేషంట్లను తరలించే అంబులెన్స్ సైతం గంటల తరబడి ఇసుక లారీల మధ్యన చిక్కుకుపోయిందంటే ఇక్కడ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

- శెనార్తి మీడియా, కరీంనగర్







# అంబులెన్స్‌కు దారి ఇవ్వని ఇసుక లారీలు

- వీణవంక నుంచి మానకొండూర్ దాకా లారీల శబ్దాల మోత
- అవస్థలు పడుతున్న రెండు మండలాల ప్రజలు
- పట్టించుకోని మైనింగ్, రెవెన్యూ శాఖలు

**శెనార్తి మీడియా, కరీంనగర్ ప్రతినిధి:**

కరీంనగర్ జిల్లా మానకొండూరు, వీణ వంక మండలాల్లోని ఇసుక రీచ్ లు ప్రజల ప్రాణాల పాలిట యమదూతలుగా మారా యి. ఈ రెండు మండలాల్లోని ఇసుక రీచ్ ల నుంచి వస్తున్న లారీలు ప్రజల ప్రాణా లతో చెలగాటమాడుతున్నాయి. దారిపోడ వునా రెండు వైపులా లారీల రాకపోకలతో ట్రాఫిక్ అంతరాయం తలెత్తుతున్నది. ఇసు క లారీల కారణంగా ఇటీవల పదుల సంఖ్య లో ప్రమాదాలు చోటుచేసకున్నాయి. తాజా గా మంగళవారం ఇసుక లారీలు రోడ్లను బ్లాక్ చేయడంతో రాకపోలకు అంతరా యం ఏర్పడింది. ఓ అంబులెన్స్ ఇసుక లారీల మధ్య చిక్కుకొని బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఇందుకు సంబంధిం చిన వీడియో సోషల్ మీడియాలో రెండు రోజులుగా సర్కులేట్ అవుతున్నది. ఇలా ప్రజల ప్రాణాలు గాలిలో దీపంలా మారినా జిల్లా ఉన్నతాధికారులు, అటు సంబంధింత శాఖ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.

**పరిమితికి మించి తరలింపు.. దిగబడుతున్న వాహనాలు**

లారీల్లో పరిమితికి మించి ఇసుక తరలి స్తుండడంతో రోడ్ల మీద దిగబడుతున్నా యి. దీంతో అక్కడ ట్రాఫిక్ సమస్య తలెత్తి గంటల పాటు రాకపోకలు పూర్తిగా నిలిచి పోతున్నాయి. దీంతో వివిధ పనుల నిమిత్తం బయటకు వచ్చిన వారు ట్రాఫిక్ లో ఇరుక్కుపోతున్నారు.

**అతివేగం**

డ్రైవర్లు ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న వారు కావడం, లోడింగ్ ఆలస్యం అవుతుం డడంతో తిరిగి వెళ్లే సమయంలో అతి వేగంగా వాహనాలు నడుపుతున్నారు. ఇది కూడా ప్రమాదాలకు కారణమవుతున్నది. అధికారులు దృష్టి సారించి ఇసుక రవాణా వాహనాలపై చర్యలు తీసుకోవాలని రెండు మండలాల ప్రజలు కోరుతున్నారు.




# పచ్చునూరులో ఇసుక మాఫియా హవా

**శెనార్తి మీడియా, కరీంనగర్ ప్రతినిధి :**



కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం పచ్చునూరులోని ఫోర్ లైన్ రోడ్డుపై ఇసుక లారీల అల్లరి ప్రజల జీవితాలను కాటేస్తోంది. ఊటూరు ఇసుక రీచ్ నిర్వాహకులు, దళారుల ఇష్టారా జ్యానికి ట్రాఫిక్ గందరగోళం రాజకీయం కొనసాగుతోంది. రహదారులు లారీ పార్కింగ్ స్థలాలుగా మారిపోవడంతో ప్రజలు రోడ్ల మీద నరకయాతన అనుభవిస్తున్నారు.

**ఐకేపీ సెంటర్ దళారుల దోపిడీ కేంద్రంగా మారింది...**

పచ్చునూరు ఐకేపీ సెంటర్ ప్రభుత్వ స్థలం పేరుతో వసూళ్ల దందా నడుస్తోంది. లారీ పార్కింగ్ కోసం దళారులు ఒక్కో లారీ నుంచి రూ. 100 నుంచి రూ. 200 వసూలు చేస్తూ, తమ జేబులు నింపు కుంటున్నారు. ఈ దోపిడీకి ప్రభుత్వ అధి కారుల మౌనమే ప్రోత్సాహమంటూ ప్రజ లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**--రైతులకు ద్రోహం: దళారుల దోపిడీ రాజ్యమేలుతుంది...**

రైతుల భూములను లీజుకు తీసుకున్న వ్యవస్థను పక్కనబెట్టి, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించడం దళారుల ఆగడాలకు తార్కాణంగా నిలుస్తోంది. రైతులు ఆదాయం కోల్పోతుండగా, దళారులు లాభాలతో పండుగ చేసుకుంటున్నారు.

**--రహదారులు రాక్షసులుగా మారిన లారీలకు బందీ...**

లారీ డ్రైవర్లు రోడ్ల మీద పార్కింగ్ చే స్తూ, ట్రాఫిక్ నిబంధనలను పాతరేస్తు న్నా రు. పాదచారులు, వాహనదారులు రోడ్ల మీద ఆహారానికే వెళ్లడం గగనంగా మారింది. రాత్రింబవళ్లు లారీల హారన్ మోతతో గ్రామాలు దద్దరిల్లుతున్నాయి. ప్రజలు శ్వాస తీసుకోవడానికే ఇబ్బంది పడుతున్న పరిస్థితి.

**అధికారుల మౌనం: అక్రమార్కులకు దారి...**

ఇసుక లారీలకు అధికారులు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోకపోవడంతో రోడ్లు ఆక్రమణకు గురవుతుండగా, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**ప్రజల హెచ్చరిక..**

ఇదే కొనసాగితే ప్రజలు నేరుగా ఉద్యమి స్తారని, అధికారుల స్పందన కో సం ఎక్కువ కాలం వేచి ఉండబోమని స్పష్టం చేస్తున్నారు. ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేయకుంటే, ప్రజల ఆగ్రహానికి అధికారు లే బాధ్యత వహించాల్సి వస్తుం ది. పచ్చు నూరు ప్రజలకు న్యాయం చేయా లంటే, వెంటనే ఈ దోపిడీ వ్యవస్థకు అం తం చెప్పి ప్రజా ప్రయోజనాలను కాపాడాలి.